# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
• జిల్లా బ్యూరో చీఫ్‌లు
• జిల్లా స్టాఫ్ రిపోర్టలు
• నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
• మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 323 గురువారం 18 జులై 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## వ్యవసాయం దండగ కాదు..
# పండుగ



- తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలి
- ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలి
- నేటి సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నాం
- రూ.7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయి
- నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తాం
- రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉంది
- ఇది నా జీవితంలో మరిచిపోలేని రోజు.. రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి
- 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ హామీని అమలు చేస్తున్నామన్న సీఎం

హైదరాబాద్

వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని చెప్పారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని అన్నారు. రేపు సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. రూ.7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయని అన్నారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామని వివరించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం ఈరోజు (బుధవారం) ప్రజా భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టివిక్రమార్క, - మిగతా3లో



## తెరుచుకోని పంజాబ్-హర్యాన సరిహద్దు

- ట్రాక్టర్ మార్చ్‌కు సన్నద్ధమవుతున్న రైతు నేతలు..!
- ప్రజలు, వాహనదారుల రాకపోకలకు అనుమతించాలంటూ పంజాబ్-హర్యానా హైకోర్టులో దాఖలైన పిటిషన్ మేరకు కోర్టులు ఆదేశాలు
- సరిహద్దులను తెరిచేందుకు ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చొరవ తీసుకోలేదు.
- శంభు సరిహద్దు తెరిచిన వెంటనే ఢిల్లీకి పాదయాత్ర చేస్తానని రాజకీయేతర ఐక్య కిసాన్ మోర్చా సభ్యుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ప్రకటన



## ప్రైవేటు కంపెనీల్లో రిజర్వేషన్లు... పోస్ట్ డిలీట్ చేసిన సీఎం

- పారిశ్రామిక వర్గాల నుంచి నిరసన వ్యక్తం కావడంతో వెంటనే ఆ పోస్టును సీఎం తొలగింపు
- కర్ణాటకలోని ప్రైవేటు సంస్థల్లో గ్రూప్ సి, డి గ్రేడ్ పోస్టుల్లో కన్నడిగులకే 100 శాతం రిజర్వేషన్లకు వీలు కల్పించే బిల్లుకు ఆమోదం
- క్యాబినెట్ ఆమోదాన్ని 'ఎక్స్' వేదికగా వివరించిన సిద్ధరామయ్య

# బదిలీలు... పైరవీలు

- మరో మూడు రోజుల్లో ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ రానుండడంతో తాము కోరుకున్న చోటుకు ట్రాన్స్‌ఫర్ అయ్యేందుకు ఆఫీసర్లు, ఉద్యోగులు ప్రయత్నాలు ముమ్మరం
- ఉద్యోగుల సాధారణ బదిలీ ప్రక్రియ మొదలుకావడంతో అంతేస్థాయిలో పైరవీలు
- రాష్ట్రంలో ఉద్యోగుల సాధారణ బదిలీలపై ఐదేండ్లుగా కొనసాగుతున్న నిషేధాన్ని ఇటీవల ప్రభుత్వం ఎత్తి వేసింది
- ఈ నెల 5 నుంచి 20లోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ



హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీ ప్రక్రియ మొదలుకావడంతో అంతేస్థాయిలో పైరవీలు జోరందుకున్నాయి. మరో మూడు రోజుల్లో ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ రానుండడంతో తాము కోరుకున్న చోటుకు ట్రాన్స్‌ఫర్ అయ్యేందుకు ఆఫీసర్లు, ఉద్యోగులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వివిధ డిపార్ట్‌మెంట్లలో దీర్ఘకాలంగా పాతుకుపోయిన మరికొందరు అక్కడి నుంచి కదలడానికి కూడా ఇష్టపడడం లేదు. ఈ క్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులను, ప్రజాప్రతిధులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రదక్షిణలు చేస్తున్నారు. 'సార్.. మీరు చెప్పినట్టు వింటాం... మీకు అనుకూలంగా పనిచేస్తాం' అంటూ ఇప్పటికే కొంతమంది పైరవీ లెటర్లు సంపాదించినట్టు సమాచారం. రాష్ట్రంలో ఉద్యోగుల సాధారణ బదిలీలపై ఐదేండ్లుగా కొనసాగుతున్న నిషేధాన్ని ఇటీవల ప్రభుత్వం ఎత్తి వేసింది. - మిగతా3లో



## భూ భ్రమణం మారుతోంది..

- కొత్త అధ్యయనంలో సంచలనాలు
- భూగ్రహంపై తీవ్ర ప్రభావం చూపుతున్న వాతావరణ మార్పులు
- ధ్రువపు మంచు కరగడంతో భూమధ్య రేఖ వైపు ద్రవ్యరాశి పంపిణీ
- స్విట్జర్లాండ్‌లోని ఈటీహెచ్ జ్యూరిచ్ యూనివర్సిటీ నూతన పరిశోధనలో వెలుగులోకి ఆసక్తికర విషయాలు

## ప్రాజెక్టుల నిర్మాణాలకు
# రూట్ మ్యాప్



- 2025, డిసెంబర్ నాటికి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టుల పూర్తి
- ముఖ్యమం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ అమలుకు నిరంతర ప్రక్రియ
- ఆగస్టు 15 న రాజీవ్ గాంధీ కెనాల్(సీతారామ ప్రాజెక్ట్)ప్రారంభం
- రాష్ట్ర నీటి పారుదలఉ సివిల్ సప్లై శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్

'రాష్ట్రంలోనీ ప్రాజెక్టుల నిర్మాణాల వేగవంతానికి నీటి పారుదల శాఖా రూట్ మ్యాప్ రూపొందించుకుందని రాష్ట్ర నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మహబూబ్నగర్ పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన వెల్లడించారు.పాలమూరు రంగారెడ్డి తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్ ల పురోగతి తో పాటు నిర్మించాల్సిన ప్రాజెక్టుల పై బుధవారం రోజున జలసౌద లో నీటిపారుదల అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. నీటి పారుదల శాఖా కార్యదర్శి రాహుల్ - మిగతా3లో




## విధ్వంసం నుంచి జార్ఖండ్‌ను కాపాడతాం

- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- జార్ఖండ్‌లో విధ్వంస పాలనకు చరమగీతం పాడి మార్పును స్వాగతించేందుకు రాష్ట్ర ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు
- రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడం ఖాయమని తేలిపోయింది
- జార్ఖండ్‌ను సంకీర్ణ సర్కార్ లూటీ చేసింది
- ప్రజలు జేఎంఎం సర్కార్ పట్ల ఆగ్రహంతో ఉన్నారు

## నైనీ బొగ్గు బ్లాక్ పనుల్లో
# వేగం పెంచాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- నాలుగు నెలల్లో గని నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి
- కంపెనీ ప్రతిష్టను పెంచేలా మైనింగ్ చేపట్టాలి
- స్థానికుల సంక్షేమాన్నిదృష్టిలో ఉంచుకొని పని చేయాలి
- నిర్వాసిత గ్రామ ప్రజలకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్, సీఎస్ఆర్ పనులు, ఉపాధి అవకాశాలు



హైదరాబాద్

సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్‌కు సంబంధించి ఇంకా మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసి నాలుగు నెలల్లో గని నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులకు - మిగతా3లో

# చరిత్ర సృష్టిస్తున్న ఐసీఏఆర్

**న్యూఢిల్లీ :** దేశంలో జనాభా రోజు రోజుకూ పెరుగుతోంది. పంటల సాగు విస్తీర?ణం తగ్గుతోంది. మరోవైపు వాతావరణ పరిస్థితుల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ నేపథ్యంలో పంటల ఉత్పత్తి పెంపు కోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) కృషి చేస్తోంది. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడి ఇచ్చే వంగడాలను అభివృద్ధి చేస్తోంది. వ్యవసాయ అనుబంధ పారి, పశుసంవర్ధక రంగాల్లో అనేక పరిశోధనలు సాగిస్తోంది. ఈ క్రమంలో ఐసీఏఆర్ వంద రోజుల్లో వంద వంగడాలు, వంద వ్యవసాయ సాంకేతికతలను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఒక శాస్త్రవేత్త, ఒక ఉత్పత్తి పేరుతో ఈమేరకు కార్యక్రమం చేపట్టింది.ఐసీఏఆర్ 96వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగాఢిల్లీలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా తృణధాన్యాలు, నూనెగింజలు, మేత పంటలు మరియు చెరకుతో సహా 56 పంటలకు చెందిన 323 రకాలను విడుదల చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించనుంది. ఈ వంగడాలు 289 రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా రూపొందించినట్లు వెల్లడించింది. ఈ 56 రకాల్లో 27 రకాలు బయో ఫోర్టిఫైడ్ రకాలు ఉన్నట్లు పేర్కొంది.కార్యక్రమంలో ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్ మాట్లాడారు. ఐసీఏఆర్ సంస్థ పరిధిలోని మొత్తం 5,521 మంది శాస్త్రవేత్తలకు ఉత్పత్తి, సాంకేతికత, మోడల్, కాన్సెప్ట్ లేదా మంచి పబ్లికేషన్‌తో రావాలని లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు. ప్రతీ సంవత్సరం ప్రారంభంలో, శాస్త్రవేత్త లేదా శాస్త్రవేత్తల బృందం ఉత్పత్తిని గుర్తించాలని తెలిపారు. ఐసీఏఆర్ శాస్త్రవేత్త లేదా సమూహం పనిని మ్యాప్ చేస్తుంది. ఇక ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇనిస్టిట్యూట్ స్థాయిలో, ప్రతీ ఆరు నెలలకు ప్రధాన కార్యాలయ స్థాయిలో పర్యవేక్షిస్తారు. ఇది సుధీర్ఘ ప్రణాళిక




అని తెలిపారు. ఈ పథకం ఐదేళ్లపాటు పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం అధిక దిగుబడినిచ్చే నూనెగింజలు, పప్పు ధాన్యాల రకాలకు సీడ్ హబ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.ఇదిలా ఉండగా ఐసీఏఆర్ 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 100 రోజుల్లో 100 కొత్త విత్తన రకాలు, 100 వ్యవసాయ సాంకేతికతలను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్ తెలిపారు. సెప్టెంబరు మధ్య నాటికి ఈ కార్యక్రమాలను ప్రారంభించేందుకు ఐసీఏఆర్ ప్రధాని నరేంద్ర మోదీని కోరుతుందని చెప్పారు.బ్రీడర్ విత్తనాల సహాయంతో సుమారు 16 మిలియన్ హెక్టార్లలో గోధుమ, 13 మిలియన్ హెక్టార్లలో వరి, 1.6 మిలియన్ హెక్టార్లలో పెర్ల్ మిల్లెట్ సహా వివిధ పంటల బయో-ఫోర్టిఫైడ్ రకాలు కింద ఉన్నాయని ఐసీఏఆర్ తెలిపింది. 2023-24లో పప్పు 0.50 మిలియన్ హెక్టార్లు, ఆవాలు 1.0 మిలియన్ హెక్టార్లలో సాగు చేసినట్లు వెల్లడించారు. వాతావరణ-తట్టుకునే సాంకేతికతల విస్తరణ అసాధారణ సంవత్సరాలలో కూడా మెరుగైన ఉత్పత్తి సాధించినట్లు తెలిపింది.ఇదిలా ఉంటే.. ఐసీఏఆర్.. 2014-15 నుంచి 2023-24 వరకు 2,593 అధిక దిగుబడినిచ్చే వివిధ రకాల వంగడాలను విడుదల చేసింది. వీటిలో బయోటిక్, అబియోటిక్ స్ట్రెస్ రెసిస్టెన్స్ కలిగిన 2,177 క్లైమేట్-రెసిస్టెంట్ (మొత్తం 83%) రకాలు మరియు 150 బయో-ఫోర్టిఫైడ్ పంట రకాలు ఉన్నాయి.

# ప్రైవేటు కంపెనీల్లో రిజర్వేషన్లు... పోస్ట్ డిలీట్ చేసిన సీఎం

**బెంగళూరు:** కర్ణాటకలోని ప్రైవేటు సంస్థల్లో కన్నడిగులకు రిజర్వేషన్లపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది. పారిశ్రామిక వర్గాల నుంచి నిరసన వ్యక్తం కావడంతో వెంటనే ఆ పోస్ట్‌ను సీఎం తొలగించారు. కర్ణాటకలోని ప్రైవేటు సంస్థల్లో గ్రూప్ సి, డి గ్రేడ్ పోస్టుల్లో కన్నడిగులకే 100 శాతం రిజర్వరేషన్లకు వీలు కల్పించే బిల్లకు ఆమోదం తెలుపుతూ కర్ణాటక మంత్రివర్గం గత సోమవారం నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ ఆమోదాన్ని సిద్ధరామయ్య 'ఎక్స్' వేదికగా వివరించారు. "సొంత రాష్ట్రంలో కన్నడిగులు ఎవరూ ఉద్యోగాలు కోల్పోకుండా చూడాలనేదే మా ప్రభుత్వ ఆకాంక్ష. రాష్ట్ర వాసులు సుఖవంతమైన జీవితం గడిపేలా అవకాశాలు కల్పించాలని మా కోరిక. కన్నడిగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. మాది కన్నడిగుల అనుకూల ప్రభుత్వం. ఆ దిశగా రాష్ట్రంలో నెలకొల్పిన అన్ని ప్రైవేటు పరిశ్రమలో సీ,డీ గ్రేడ్ పోస్టుల్లో 100 శాతం కన్నడిగుల నియామకాన్ని తప్పనిసరి చేసే బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది" అని ఆయన తెలిపారు. కాగా, క్యాబినెట్ నిర్ణయంపై పారిశ్రామిక వేత్తల నుంచి నిరసనలు వ్యక్తం కావడంతో ఆ పోస్ట్‌ను సిద్ధరామయ్య తొలగించారు.

**కార్మిక మంత్రిత్వ శాఖ వివరణ**

సిద్ధరామయ్య పోస్టుపై కర్ణాటక కార్మిక మంత్రి సంతోష్ ఎస్ లాడ్ బుధవారంనాడు వివరణ ఇచ్చారు. ప్రైవేటు సంస్థల్లో నాన్ మేనేటిమెంట్ కోటాలో 70 శాతం, మేనేజిమెంట్ కోటాలో 50 శాతం పోస్టులను కన్నడిగులకు కేటాయించాలని తాము చెప్పినట్టు తెలిపారు. అలాంటి స్కిల్స్ లేనప్పుడు ఔట్



సోర్సింగ్‌ను తీసుకోవచ్చని అన్నారు. అయితే స్థానికంగా అలాంటి నైపుణ్యాలు ఉన్నప్పుడు వారికి ప్రాధాన్యం ఇచ్చేలా చూసేందుకు చట్టం తేవాలని ప్రభుత్వం ఆలోచనగా ఉందన్నారు. "కర్ణాటక స్టేట్ ఎంప్లాయిమెంట్ ఆఫ్ లోకల్ క్యాండిడేట్స్ ఇన్ ది ఇండస్ట్రీస్, ఫ్యాక్టరీస్ అండ్ అదర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ బిల్-2024"ను న్యాయశాఖ గురువారంనాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది.

**పారిశ్రామిక వర్గాల్లో వ్యతిరేకత**

కాగా, ప్రైవేటు సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలనే క్యాబినెట్ నిర్ణయం 'ఫాసిస్ట్' చర్య అని, రాజ్యాంగవిరుద్ధమని మణిపాల్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ చైర్మన్ మోహన్ దాస్ పాయ్ అన్నారు. ఇది పూర్తిగా వివక్షాపూరితమైందని, వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఇలాంటి చర్యల కంటే స్థానికులకు నైపుణ్యాలు మెరుగుపరచడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. ప్రైవేటు సెక్టార్‌లోని రిక్రూట్‌మెంట్ బోర్డులో ప్రభుత్వాధికారి జోక్యం చేసుకుంటారా? అని ప్రశ్నించారు. సాంకేతికరంగంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని, దానిని ప్రభావితం చేసే బిల్లును అనుమతించకూడదని బయాకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా అభిప్రాయం వ్యక్తం చేసారు. అధిక నైపుణ్యం ఉన్న సిబ్బంది నియామకాల విషయంలో మినహాయింపులు ఉండాలన్నారు. టెక్ హబ్‌గా తమకు నైపుణ్యం కలిగిన సిబ్బంది అవసరమని, స్థానికులకు ఉద్యోగాల కల్పన లక్ష్యంగా తీసుకుంటే టెక్నాలజీరంగంలో లీడింగ్ పొజిషన్‌పై ప్రభావం పడుతుందన్నారు. ఇది హ్రస్వదృష్టి కలిగిన బిల్లు అని కర్ణాటక అసోచామ్ కో-చైర్మన్ ఆర్ఎం మిశ్రా అన్నారు. ప్రతి ప్రైవేటు కంపెనీలోనూ ప్రభుత్వ అధికారిని నియమిస్తే కంపెనీలు ఇండియన్ ఐడీ, గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు బెంబేలెత్తుతాయని చెప్పారు.

# తెరుచుకోని పంజాబ్-హర్యాన సరిహద్దు

పంజాబ్-హర్యానా శంభు సరిహద్దు తెరవాలంటూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా తెరుచుకోలేదు. ఇటీవల వారంరోజుల్లోగా తెరవాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రజలు, వాహనదారుల రాకపోకలకు అనుమతించాలంటూ పంజాబ్-హర్యాన హైకోర్టులో దాఖలైన పిటిషన్ మేరకు కోర్టులు ఆదేశాలు ఇచ్చింది. కోర్టు విధించిన గడువు నేటితో ముగియనున్నది. సరిహద్దులను తెరిచేందుకు ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చొరవ తీసుకోలేదు. హైకోర్టు తీర్పుపై హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మరోవైపు ఫిబ్రవరి నుంచి ఆందోళనలు చేస్తున్న రైతులు హైకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీకి పాదయాత్రలు చేస్తామని ప్రకటించారు. శంభు సరిహద్దు తెరిచిన వెంటనే ఢిల్లీకి పాదయాత్ర చేస్తానని రాజకీయేతర ఐక్య కిసాన్ మోర్చా సభ్యుడు జగ్జిత్ సింగ్ దల్లెవాల్ ప్రకటించారు. ఆగస్టు 15న ట్రాక్టర్ మార్చ్ చేపట్టాలని నిర్ణయించారు. ఈ ట్రాక్టర్ మార్చ్‌ను దేశవ్యాప్తంగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రైతుల ఉద్యమంలో వాటర్ కెనన్ బాయ్‌గా పేరు తెచ్చుకున్న నవదీప్ జల్‌బేరా పంజాబ్-హర్యానా హైకోర్టు నుంచి రెగ్యులర్ బెయిల్ పొందడంతో బుధవారం అంబాలా ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడించే నిర్ణయాన్ని రైతు నేతలు వాయిదా వేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్, రాంలీలా మైదాన్‌లో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు అనుమతించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దారిలో ఎక్కడైనా అడ్డుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే అక్కడే ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. శుభకరన్ మరణించిన అంశంపై హర్యానా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని దల్లెవాల్ ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా సంయుక్త సమావేశం జూలై 22న



న్యూఢిల్లీలో జరగనుంది. రెండు ఫ్రంట్‌లు రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌తో సహా ప్రతిపక్ష నేతలందరికీ లేఖలు రాశాయి. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎంఎస్‌పీ హామీ చట్టంతో సహా రైతుల అన్ని డిమాండ్లపై ప్రైవేట్ బిల్లును తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి. రానున్న రోజుల్లో రెండు ఫ్రంట్‌ల అధికారులు హర్యానాలో ఇంటింటికీ వెళ్లి రైతులు, కూలీలకు అవగాహన కల్పించనున్నారు. సెప్టెంబర్ 15న హర్యానాలో జాతీయ స్థాయి కిసాన్ మహాపంచాయత్ జరగనుంది. ఇందులో లక్షలాది మంది రైతులు పాల్గొంటారు. మరో వైపు అంబాలా డిప్యూటీ కమిషనర్ షాలీన్ జిల్లాలో ఇండియన్ సివిల్ సెక్యూరిటీ కోడ్ సెక్షన్ 163ని విధించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడడంపై నిషేధం అమలులో ఉంటుంది. ఈ ఆదేశాలు జూలై 17 నుంచి వచ్చే రెండు నెలల పాటు అమల్లో ఉండనున్నాయి. పంజాబ్‌లోని భటిండా, సిర్సా నుంచి వెయ్యి మంది రైతుల బృందం 17, 18 తేదీల్లో అంబాలా ఎస్పీ కార్యాలయానికి ఘెరావ్ చేయడానికి చేరుకున్నారు. ఇక సరిహద్దును తెరవాలన్న హైకోర్టు ఆదేశాలపై హర్యానా ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ నెల 22న విచారించనున్నది.


## పాపం.. న్యాయం కోసం రైతు పొర్లు దండాలు



౦౦తనకున్న కొద్ది భూమిని స్థానిక మాఫియా లాగేసుకుంది. తనకు జరిగిన అన్యాయాన్ని జిల్లా ఉన్నధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా.. వారు మాత్రం పట్టించుకోలేదు. దీంతో ఏం చేయాలో ఆ రైతుకు తెలియలేదు. ఆ క్రమంలో ఇప్పుడు మనం ఏం చేయాలని ప్రశ్నించుకొంటూ సదరు రైతు కలెక్టర్‌లో పొర్లు దండాలు పెట్టడం ప్రారంభించాడు. దాంతో కలెక్టరేట్‌లోని సిబ్బందితోపాటు అక్కడికి వచ్చిన స్థానికులు సైతం పొర్లు దండాలు పెడుతున్న రైతును ఆసక్తిగా గమనించారు. అంతేకాదు.. ఆతడు ఆ విధంగా ఎందుకు చేస్తున్నాడంటూ అక్కడున్న వారిని ప్రశ్నించారు. అందుకు సంబంధించిన ఓ వీడియో.. మీడియాలో.. సోషల్ మీడియాలో వైరలవుతుంది. ఇక వివరాల్లోకి వెళ్లితే.. మధ్యప్రదేశ్ మాండసోర్ జిల్లాలో సుఖద్ గ్రామానికి చెందిన రైతు శంకర్ లాల్. అతడికి కొంత భూమి ఉంది. ఆ భూమిని స్థానిక భూ కబ్జాదారులు ఆక్రమించారు. ఈ అంశాన్ని పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాడు. అయినా పలితం లేకుండా పోయింది. దీంతో శంకర్ లాల్ విసిగి వేసారి పోయాడు. ఇక చేసేది లేక.. కలెక్టర్ కార్యాలయంలో పొర్లు దండాలు చేయడం ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ దిలీప్ యాదవ్ స్పందించారు. రైతు భూమి ఆక్రమణ కేసును త్వరలో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. రైతు శంకర్ లాల్ మాట్లాడుతూ.. లాండ్ మాఫియాతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తాశీల్దార్ చేసిన తప్పునకు.. రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామం కారణంగా తాను పలుమార్లు ఇబ్బందులకు గురయ్యానని గుర్తు చేసుకున్నారు. ఈ ప్రభుత్వంలో.. ఈ పాలనతో తాము సంతోషంగా లేనని కుండ బద్దలుకొట్టారు. అధికారులు అవినీతిలో మునిగిపోయారన్నారు. రైతులు మోసపోయారని... తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని శంకర్ లాల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మరోవైపు సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ కావడంతో.. నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ఈ ప్రభుత్వాలు ఎలా ఉన్నాయి.. సామాన్యడికి ఎలా.. ఎంతలా సహకరిస్తున్నాయనేందుకు ఈ వీడియో అసలు సిసలు ఉదాహరణ అని నెటిజన్లు ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నారు.

## రేపు సాయంత్రం ఢిల్లీలోని బీజేపీ హెడ్‌క్వార్టర్స్‌కు ప్రధాని మోదీ.. ఎందుకంటే..!

ప్రధాని నరేంద్రమోదీ రేపు (గురువారం) సాయంత్రం 6 గంటలకు దేశ రాజధాని ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయానికి వెళ్లనున్నారు. అక్కడ పార్టీ శ్రేణులతో సమావేశం కానున్నారు. పార్టీకి సంబంధించిన పలు అంశాలపై వారితో



చర్చించనున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసే సమావేశంలో బీజేపీ శ్రేణులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించనున్నారు. ఈ విషయాన్ని బీజేపీ వర్గాలు మీడియాకు తెలిపాయి. ప్రధాని నరేంద్రమోదీ మూడోసారి భారత ప్రధానిగా ఎన్నికైన తర్వాత ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడం ఇదే తొలిసారి. ప్రధాని మోదీ తొలిసారి పార్టీ ఆఫీస్‌కు వస్తుండటంతో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ సమావేశంలో రాబోయే ఎన్నికల గురించి కూడా శ్రేణులతో ప్రధాని చర్చించనున్నట్లు సమాచారం. త్వరలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆయా ఎన్నికలకు అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఈ సమావేశంలో బీజేపీ నేతలు చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## భూ భ్రమణం మారుతోంది

మానవ ప్రేరేపిత వాతావరణ మార్పులు భూగ్రహాన్ని ప్రభావితం చేస్తున్నాయి. అనేక మార్పులకు కారణమవుతున్నాయి. ఏకంగా భూ భ్రమణం మారుతోందని నూతన అధ్యయనం వెల్లడించింది. వాతావరణ మార్పు భూమి అక్షం మార్పునకు కూడా దారితీస్తోందని స్విట్జర్లాండ్‌లోని ఈటీహెచ్ జ్యూరిచ్



యూనివర్సిటీ నూతన పరిశోధన పేర్కొంది. ధ్రువపు మంచు కరుగుతోందని, ఈ నీరు భూమధ్యరేఖ వైపు ప్రవహిస్తోందని, పర్యవసానంగా భూగ్రహం ద్రవ్యరాశి పంపిణీ జరుగుతోందని, గ్రహం భ్రమణ వేగాన్ని తగ్గిస్తోందని అధ్యయనం పేర్కొంది. పగటి సమయం కాస్త ఎక్కువగా ఉండేందుకు ఈ పరిణామం దారితీస్తుందని వివరించింది. ఈ మేరకు 'నేచర్ జియోసైన్స్'లో అధ్యయనాన్ని ప్రచురించింది. కాగా ఈ నూతన అధ్యయనానికి నాయకత్వం వహించిన ప్రొఫెసర్ బెనెడిక్ట్ సోజా స్పందిస్తూ.. వ్యక్తులు తమ చేతిని చాచి తిప్పుతున్న సదృశ్యానికి ఉదాహరణగా వివరించారు. భూమి ద్రవ్యరాశి అక్షం నుంచి దూరంగా కదిలినప్పుడు భ్రమణ వేగం పెరుగుతుందని, ద్రవ్యరాశి రివర్స్‌లో పంపిణీ అయినప్పుడు భ్రమణం నెమ్మదిస్తుందని వివరించారు. సాధారణంగా చంద్రుడి గురుత్వాకర్షణ శక్తి ప్రభావం భూమిపై వుంటుంది. అయితే మనుషులు కర్బన ఉద్గారాలను ఇదే స్థాయిలో నిరంతరాయంగా కొనసాగిస్తే వాతావరణ మార్పులు చంద్రుడి ప్రభావాన్ని కూడా అధిగమించి ప్రభావం చూపగలవని పరిశోధకులు గుర్తించారు. వాతావరణ మార్పులు తీవ్రమైన ప్రభావం చూపించే అవకాశం ఉందని బెనెడిక్ట్ సోజా హెచ్చరించారు. వాతావరణ మార్పులు భూగ్రహంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తాయని అన్నారు.

## విధ్వంసం నుంచి జార్ఖండ్‌ను కాపాడతాం

జార్ఖండ్‌ను విధ్వంసం నుంచి కాపాడి, ప్రజల సహకారంతో కాషాయ సర్కార్‌ను ఏర్పాటు చేసేందుకు బీజేపీ కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. జార్ఖండ్‌లో విధ్వంస పాలనకు చరమగీతం పాడి మార్పును స్వాగతించేందుకు రాష్ట్ర ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో పార్టీ శ్రేణుల ఉత్సాహం చూస్తుంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడం ఖాయమని తేలిపోయిందని చెప్పారు. జార్ఖండ్‌ను సంకీర్ణ సర్కార్ లూటీ చేసిందని, ప్రజలు జేఎంఎం సర్కార్ పట్ల ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. యువతకు ఉద్యోగాలిస్తామని హామీ ఇస్తూ గద్దెనెక్కిన సర్కార్ తన హామీని విస్మరించిందని చెప్పారు. నెలకు రూ. 5,000 నుంచి రూ. 7000 వరకూ నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని, నిరుద్యోగ యువతకు ఈ మొత్తం అందుతున్నదా అని ప్రశ్నించారు. ఆడపడుచులకు ప్రతినెలా రూ. 2000 ఇస్తామన్నారని, ఏ ఒక్కరికైనా రూ. 2000 ఇస్తున్నారా అని ఆయన నిలదీశారు. తాము అధికారంలోకి వస్తే జార?ండ్ ప్రయోజనాలు కాపాడతామని పేర్కొన్నారు.

# వ్యవసాయం దండగ కాదు.. పండుగ

-మొదటిపేజీ తరువాయి

తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. రేపు (గురువారం) రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం జరిగింది. పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. పీసీసీ చీఫ్ రేవంత్ అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పామని, ముందే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారని సీఎం రేవంత్ గుర్తుచేశారు. రుణమాఫీ చేస్తామని చెబితే ఇది అసాధ్యమని చాలామంది అన్నారని చెప్పారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని సాధ్యమని నిరూపించామని వివరించారు. రేపు సాయంత్రం రైతుల ఖాతాలో డబ్బులు పడతాయని తెలిపారు. 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షను ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పితే చట్టమేనని ఉద్ఘాటించారు. సోనియా గాంధీ కుటుంబం గౌరవం కాపాడాలని అన్నారు. దేశానికి ఆదర్శ పాలన మనం ఎందుకు చేయకూడదని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ లోపల మరో లక్ష వేస్తామని ప్రకటించారు. వ్యవసాయం దండగ కాదు పండుగ అని వివరించారు. రైతులకు రుణమాఫీ చేయడం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

పాస్ పుస్తకం ఉన్న అందరికీ రైతు రుణ మాఫీ అవుతుందని స్పష్టం చేశారు. మాల్యా, నీరవ్ మోదీ లాంటి వారు వేల కోట్ల అప్పుల ఉన్న ఏం చేయలేరని రైతులను మాత్రమే ఇబ్బందులు పెడతారని అన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చెప్పడానికే రూ. 2 లక్షల రుణ మాఫీని అమలు చేస్తున్నామని



వివరించారు. రుణమాఫీపై గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రచారం చేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ఓట్లు అడగడానికి గ్రామాలకు వెళ్లామని. ఇప్పుడు రుణ మాఫీ చేశామని గ్రామాల్లో చెప్పాలని అన్నారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని పేర్కొన్నారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అన్నారు. రేపు సాయంత్రం 4 గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామన్నారు. రూ. 7 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళతాయన్నారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఆగస్టులో రూ. 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**కేసీఆర్ లాగా మాటలు చెప్పి మభ్యపెట్టడం లేదు**

రుణమాఫీ పేరుతో కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను తాము మభ్యపెట్టడం లేదన్నారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్నారు. అందుకే ఏకమొత్తంలో రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నామన్నారు. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ అని తెలిపారు. మనం చేస్తున్న మంచి పనిని ప్రజలకు వివరించాలని కేడర్‌కు ముఖ్యమంత్రి సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయుల్లో కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. 'రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని సగర్వంగా చెప్పండి.. రుణమాఫీపై జాతీయస్థాయిలో చర్చ జరగాలి' అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే విడతలో రూ. 31 వేల కోట్లతో రుణమాఫీ చేయలేదన్నారు.

**గ్యారెంటీని అమలు చేశామని పార్లమెంట్‌లో చెప్పండి**

రాహుల్ గాంధీ ఇచ్చిన గ్యారెంటీని అమలు చేశామని పార్లమెంట్‌లో ఎంపీలు ప్రస్తావించాలని సూచించారు. రేపు గ్రామాల్లో, మండల కేంద్రాల్లో కూడలి నుంచి రైతు వేదికల వరకు బైక్ ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఎక్కడికక్కడ ఒక పండగ వాతావరణంలో సంబరాలు జరపాలని... ఏడు నెలల్లో మన ప్రభుత్వం సంక్షేమానికి రూ. 30 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.

రుణమాఫీపై జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని అన్నారు. పార్లమెంటు సభ్యులు రుణమాఫీపై నేషనల్ మీడియాలో చెప్పాలన్నారు. దేశంలో ఇంతవరకూ ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పని తెలంగాణ ప్రభుత్వం చేసిందని ఉద్ఘటించారు. రుణమాఫీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ కాదని. ఇది రాహుల్ గాంధీ హామీ అని వివరించారు. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ఉచిత కరెంట్, ఆరోగ్యం శ్రీ, ఇందిరమ్మ ఇళ్ల గురించి ఇప్పటికే చెప్పుకుంటున్నామని తెలిపారు. రేపు రైతు బంధు గురించి 20 సంవత్సరాలు చెప్పు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ప్రాజెక్టుల నిర్మాణాల నిర్మాణాలకు రూట్ మ్యాప్

-మొదటిపేజీ తరువాయి



బొజ్జ,అదనపు కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, నీటిపారుదల శాఖా సలహాదారు అదిత్యా దాస్,ఇ యన్ సి అనిల్ కుమార్ సంబంధిత అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా బేసిన్ పరిధిలోని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ తో పాటు మహబూబ్నగర్ జిల్లాలోని కోయిల్ సాగర్,ఆర్ బి ఎల్ ఐ యస్,జే. ఎన్.ఎల్.ఐ .యస్,డిండి ఎల్ ఐ యస్,ఏ.యం.ఆర్ యస్ ఎల్ బి సి ,నెట్టెంపాడు, భీమా,కల్వకుర్తి ఎల్ ఐ సి లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, నిల్వాయి ప్రాజెక్ట్,పాలెం వాగు,మత్తడి వాగు,యస్.ఆర్ యస్.పి ఫేస్2,చనాకా కోరాట,లోయర్ పెన్ గంగా, దేవాదుల ,మోదీ కుంటవాగు,యస్.వై.పి ??,జే సి ఆర్ డి ఎల్ ఐ యస్, సీతారామ ఎల్ ఐ యస్ లపై సమగ్రమైన సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు.వీటిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్ట్ లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, మోదీకుంట,లోయర్ పెన్ గంగా, చనాక కోరాట,శ్రీపాద ఎల్లంపల్లి,జే సి ఆర్ డి ఎల్ యస్ తదితరాలు పూర్తి చేసేందుకు 8,000 కోట్ల పై చిలుకు అవుతుందన్న అంచనాకు అధికారులు వచ్చారన్నారు.అయితే అదే సమయంలో 2025 డిసెంబర్ మాసాంతానికి పూర్తి చేయాలన్న నిర్దేశిత లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించుకున్న తాము నీటి పారుదల శాఖకు అదనంగా మరో 11 వేల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్థిక శాఖకు పంపాలని నిర్ణయించామన్నారు.రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో 28,000 కోట్లు నీటి పారుదల శాఖాకు కేటాయించగా అందులో గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల నిర్మాణాల పేరుతో చేసిన అప్పులకు కడుతున్న వడ్డీయే 18,000 కోట్లు అని మరో రెండు వేల కోట్లు జీత భత్యాలకే ఖర్చు అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. అందుకే అదనపు బడ్జెట్ ను సమీకరించుకుని సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఆరు లక్షల పై చిలుకు ఎకరాలు సేద్యంలోకి తేవాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.అందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను ఏ,బి,సి కేటగిరీలుగా విభజించామన్నారు.ఇప్పటికే పూర్తి కావొచ్చిన వాటిని ఏ కేటగిరీలో, ఆ తరువాత బి,ఆ తరువాత సి లుగా విభజించడం జరిగిందన్నారు. ఏ కేటగిరీలో 240.66 కోట్లతో 47,882 ఏకరాల ఆయకట్టును సేద్యం లోకి తీసుకొస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే విదంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులుగా నిర్మితమౌతున్న ప్రాజెక్టులకు సుమారు 7,500 కోట్ల పై చిలుకు అంచనా వ్యయంతో 5,84,770 ఎకరాల ఆయకట్టు భూమిని సేద్యం లోకి తీసుక రానున్నట్లు ఆయన చెప్పారు. అదే విదంగా నిర్మల్ జిల్లా సదర మాట్ ప్రాజెక్టు ను ఈ నేల చివరి నాటికి,ఖమ్మం జిల్లాలో రాజీవ్ కెనాల్(సీతారాం ప్రాజెక్ట్ )ను ఆగస్టు 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## నైనీ బొగ్గు బ్లాక్ పనుల్లో వేగం పెంచాలి



-మొదటిపేజీ తరువాయి

దిశా నిర్దేశం చేశారు. మంగళవారం సచివాలయంలో నైనీ బొగ్గు బ్లాకు పై ఇంధన శాఖ కార్యదర్శిరోనాల్డ్ రోస్, సింగరేణి ఎన్.బలరామ్, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. 135 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణి తొలిసారిగా తెలంగాణ వెలుపల చేపడుతున్న ప్రాజెక్టు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ, కంపెనీ ప్రతిష్టను పెంచేలా మైనింగ్ చేపట్టాలన్నారు. స్థానికు ల సంక్షేమాన్నిదృష్టిలో ఉంచుకొని పని చేయాలని సూచించారు. నైనీ బొగ్గు బ్లాక్‌కు ఇప్పటికే అన్ని అనుమ తులు లభించాయి. ఈ నేపథ్యంల సింగరేణికి ఆ రాష్ట్ర అటవీశాఖ ద్వారా బదలాయించిన 783.27 హెక్టార్ల అటవీ స్థలంలో చెట్ల లెక్కింపు, వాటి తొలగింపు, తదుపరి ఆ స్థలం అప్పగింత పై ఒడిశా ముఖ్య మంత్రి సాను కూలంగా స్పందించారు. కావున ఆ రాష్ట్ర అటవీశాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపాలని ఆయన సింగరేణి సంస్థను ఆదేశించారు. అలాగే నిర్వాసిత గ్రామ ప్రజలకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, సీఎస్ఆర్ పనులు, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కాలక్రమ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు.

# బదిలీలు... పైరవీలు

-మొదటిపేజీ తరువాయి

ఈ నెల 5 నుంచి 20లోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. షెడ్యూల్ ప్రకారం 5 నుంచి 8 వరకు బదిలీలకు అర్హులను, కేటగిరీల వారీగా ఖాళీలను ప్రకటించారు. 9 నుంచి 12 వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్లు తీసుకున్నారు. 13 నుంచి 18 వరకు అప్లికేషన్లను పరిశీలించి మాస్టర్ లిస్ట్‌ను తయారు చేస్తారు. 19, 20 తేదీల్లో ఉద్యోగులకు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు జారీ కానున్నాయి. బదిలీ అయిన ఉద్యోగులు మూడు రోజుల్లో ప్రస్తుత స్థానాల నుంచి రిలీవ్ అయి కొత్త పోస్టింగ్‌లో చేరాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లాలు, జోన్లు, మల్టీజోన్లు, రాష్ట్ర స్థాయి కేడర్లకు సంబంధించిన కసరత్తు జరుగుతోంది. అటెండర్లు, రికార్డ్ అసిస్టెంట్లు, టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్లు జిల్లా పరిధిలో బదిలీ కానున్నారు. జోన్ పరిధిలో సీనియర్ అసిస్టెంట్లు, డిప్యూటీ తహసీల్దార్లు, గ్రేడ్ 1, 2, 3 పంచాయతీ సెక్రటరీలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఏఎన్‌ఎంలు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెన్నీషియన్లు, వెటర్నరీ అసిస్టెంట్లు జోన్ పరిధిలోని జిల్లాలకు బదిలీ కానున్నారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఏఎస్‌డబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు, ఏటీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ సివిల్ సర్జన్లు మల్టీ జోన్ పరిధిలోకి వస్తారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా అధికారులతో పాటు సివిల్ సర్జన్లు, డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాళ్లు బదిలీ అయ్యే అవకాశం



ఉంది.ఆయా డిపార్ట్‌మెంట్లలో 40 శాతం మంది ఆఫీసర్లు, ఉద్యోగులు మాత్రమే ట్రాన్స్‌ఫర్ కానున్నారు. ఒక స్థానంలో నాలుగు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న వారిని తప్పనిసరిగా ట్రాన్స్‌ఫర్ చేయాలన్న ఆదేశాలు ఉన్నాయి. రెండేండ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు కోరుకున్న చోట ఖాళీలుంటే బదిలీ చేయవచ్చు. అయితే 40 శాతం బదిలీలను ఆసరాగా చేసుకొని కొంతమంది అధికారులు, సిబ్బంది తాము కోరుకున్న చోటుకు ట్రాన్స్‌ఫర్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జోన్, మల్టీ జోన్ పరిధిలో సొంత ప్రాంతాలకు దూరంగా పనిచేస్తున్న వారు తమ స్వస్థలాలకు దగ్గరగా వెళ్లాలని కోరుకుంటున్నారు. ఆర్థిక లావాదేవీలు, ఆదాయం వచ్చే శాఖల్లో పనిచేస్తున్న మరికొందరు మాత్రం ప్రస్తుత స్థానాల నుంచి కదలడానికి ససేమిరా అంటున్నారు. కోరుకున్న స్థానాలకు బదిలీ అయ్యేందుకు కొంతమంది అధికారులు, ఉద్యోగులు జోరుగా పైరవీలు సాగిస్తున్నారు. ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు రావడానికి మరో రెండు రోజుల సమయం మాత్రమే ఉండడంతో తమకు అనుకూలమైన పోస్టింగ్ సాధిం చుకునేందుకు ఉన్నతాధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల లీడర్ల చుట్టూ తిరుగుతున్నారు. ఎన్నికలతో సంబంధం ఉన్న శాఖల్లో పని చేస్తున్నవారు ఇప్పటికే ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు. వారిలో కొందరు పాత స్థానాలకు రావడానికి ట్రై చేస్తున్నారు. మరికొందరు బదిలీలను తప్పించుకునేందుకు ఇతర శాఖల్లోకి డిప్యూటేషన్‌పై వెళ్లారు. అటెండర్ నుంచి అధికారి వరకు ఒకే జిల్లాలో పనిచేస్తున్న వారు చాలామంది ఉన్నారు. ఇలాంటి వారందరికీ ట్రాన్స్‌ఫర్లు తప్పనిసరి కావడంతో టెన్షన్ పడుతున్నారు. కొంతమంది బదిలీలను తప్పించుకోవడానికి దారులు వెతుకుతున్నారు.

# తాత్కాలిక ఉద్యోగులతోనే హెచ్ఎండీఏ

**హైదరాబాద్ :** హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడంలో హెచ్ఎండీఏది కీలక పాత్ర. ఏడు జిల్లాల పరిధిలో విస్తరించి, మౌలిక వసతులు, భవన నిర్మాణ అనుమతులలో అత్యంత ప్రముఖ పాత్రను పోషిస్తుంది. హైదరాబాద్ పరిధిని విస్తరించేలా, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామంటూ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. అదే సమయంలో హెచ్ఎండీఏను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, సంస్థ బలోపేతానికి అవసరమైన మానవ వనరుల కొరత ఇప్పుడూ ఆ సంస్థను వేధిస్తున్నాయి. ఏళ్లుగా ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో, డిప్యూటేషన్ ఉద్యోగులతో నెట్టుకొస్తుంది. దీంతో హెచ్ఎండీఏ అధికారులను పూర్తి స్థాయిలో అమలులోకి రావడంలో జాప్యం జరుగుతుంది. గడిచిన కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలను ఇకనైనా భర్తీ చేస్తే గానీ హెచ్ఎండీఏ బలోపేతం సాధ్యం కాదనీ పలువురు ఉద్యోగులు చెబుతున్నారు.భారీ లే అవుట్లు, ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్ ప్రాజెక్టులు, సిటీ నలువైపులా కొత్త కొత్త టౌన్‌షిప్‌లకు అనుమతులు ఇవ్వడంలో హెచ్ఎండీఏదీ ప్రధాన పాత్ర. అంతే కాకుండా నగరానికి మణిహారంగా ఉన్న ఓఆర్ఆర్ నిర్వహణ, అవుటర్‌కు సమీపంలో లంగ్ స్పేస్‌ను పెంచడంలో కీలకమైన అర్బన్ ఫారెస్ట్ పార్కుల నిర్మాణంతో పాటుగా మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం వంటి వ్యవహారాలన్నీ హెచ్ఎండీఏ నిర్వహిస్తోంది. ఇందులో ప్లానింగ్, ఇంజనీరింగ్‌తో పాటు అర్బన్ ఫారెస్ట్రీ వంటి ప్రధాన విభాగాలు ఉండగా, హెచ్ఎండీఏ ఇప్పటివరకు ఎన్నో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులు, నిర్మాణ అనుమతులను జారీ చేసింది. ఓ వైపు నిర్మాణ అనుమతులకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చినా, నిర్మాణ అనుమతులను పర్యవేక్షించడానికి ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. అదే విధంగా కీలకమైన ప్రాజెక్టులను చేపట్టే ఇంజనీరింగ్ విభాగం కూడా చాలీచాలనీ సిబ్బందితో నెట్టుకొస్తుంది. ఎక్కడా ఏ ప్రాజెక్టును చేపట్టాలి. ఎప్పుడూ వాటిని పూర్తి చేయాలనే విషయాలను పర్యవేక్షించేందుకు సిబ్బంది కరువైంది. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ఎండీఏ పరిధిని ట్రిపుల్ ఆర్ వరకు విస్తరించాలనే ప్రతిపాదనలను తెర మీదకు తీసుకువస్తున్న తరుణంలో, సిబ్బంది కొరత ఇప్పుడు ఆ విభాగంలో చర్చనీయాంశంగా మారింది. 18 ఏండ్ల కిందట హెచ్ఎండీఏకు 600 పోస్టులు మంజూరైతే, ఇప్పటివరకు ఉద్యోగుల సంఖ్య 15శాతం లోపే ఉంటుంది. ఇక ఉద్యోగులందరినీ డిప్యూటేషన్, అవుట్ సోర్సింగ్ విధానంలో ఎప్పుడో భర్తీ చేసిన సిబ్బందితోనే ఇప్పటికీ నెట్టుకొస్తున్నారు.ఇన్నాళ్లుగా డిప్యూటేషన్ విధానంలో నెట్టుకొచ్చినా, పరిధిని పెంచే యోచనలో ఉన్న ప్రభుత్వానికి భర్తీ విషయంపై దృష్టి పెట్టాలని అంటున్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఖజానా నింపడంలో కీలకమైన ప్లానింగ్ విభాగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు మాతృ సంస్థ ఉద్యోగులను కాదనీ, డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారులే వ్యవహారాలు చక్కబెట్టుస్తున్నారు. ఈ క్రమంలో బిల్డింగ్, లే అవుట్ అనుమతుల విషయంలో కీలకమైన ఈ విభాగాన్ని పూర్తి స్థాయిలో మాతృ సంస్థ ఉద్యోగులను తీసుకు రావడం వలన, పాలన వ్యవహారాల్లోనూ పారదర్శకత పెరుగుతుంది. కానీ, ప్రభుత్వం అవేవీ పట్టనట్లుగా కేవలం పరిధి పెంచి ఉన్న సిబ్బందితోనే నెట్టుకొస్తూ రెవెన్యూ పెంచుకునేందుకు దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. సిబ్బంది కొరత కారణంగా పని ఒత్తిడి పెరుగుతుందే తప్పా? సమర్థవంతంగా పనిచేసే సిబ్బంది లేరని హెచ్ఎండీఏ వర్గాలు చెబుతున్నాయి. అధికారంలోకి వస్తే లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ చెప్పిన కాంగ్రెస్ అధినేత రేవంత్ రెడ్డి, ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాల భర్తీపై ఒక్కసారి కూడా చర్చించలేదు. ప్రధానంగా ప్రభుత్వానికి రెవెన్యూ తీసుకు రావడం లో కీలకమైన ప్లానింగ్ విభాగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. తాజాగా అరకొర సిబ్బందితో నెట్టుకొస్తున్న ఉద్యోగు లు, పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలని ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ లేఖలో జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ల కొరత తీవ్రంగా ఉందన్నారు. 44 మంది ఉండాల్సిన విభాగంలో కేవలం ఒక్కరే ఉన్నారని, మిగిలిన వారంతా అవుట్ సో ర్సింగ్, డిప్యూటేషన్‌పై వచ్చినవారే ఉన్నారు. అదే విధంగా ఏఈఈ, జూనియర్ అసిస్టెంట్లు, అర్కిటెక్చరల్ డ్రాఫ్ట్‌మెన్, టైపిస్టులు ఇలా 200కు పైగా ఉద్యోగుల భర్తీ తక్షణమే చేయాలని కోరింది. అదే సమయంలో ఉద్యోగాల భర్తీ చేయకపోవడంతో అన్ని రిటైర్డ్ అయ్యేవారితో వి భాగాలన్నీ ఖాళీ అవుతున్నాయని హెచ్ఎండీఏ వర్గాలు పేర్కొన్నాయి. ఈ క్ర మంలో ఉద్యోగులకు వచ్చే ప్రమోషన్లలో అన్యాయం జరుగుతుందని, ఉన్నత స్థాయి క్యాడర్లలో ఉండే ఉద్యోగాలకు డీటీసీపీ, ఇతర ఇతర ఇంజనీరింగ్ శాఖల నుంచి ఉద్యోగులు రావడంతో, మాతృ సంస్థలో నియమితులైన ఉద్యోగులు పదోన్నతి అవకాశాలను కోల్పోతున్నారని చెబుతున్నారు. ఈ క్రమంలో హెచ్ఎండీ ఏ పరిధిని పెంచాలని భావిస్తున్న ప్రభుత్వం తొలుత పూర్తి స్థాయి సిబ్బంది నియామాకంపై దృష్టి పెట్టాలన్నారు. సరిపోయేంత సిబ్బంది ఉన్నప్పుడే హెచ్ఎండీఏ పాలనా వ్యవహారాలు మెరుగుపడతాయని, లేదంటే ఆదాయ వనరులను కోల్పోయే అవకాశం ఉంటుందని హెచ్ఎండీఏ వర్గాలు పేర్కొన్నాయి.

# పోరాటయోధుడు పండగ సాయన్న

**- భూస్వాములకు, రజాకర్లకు వ్యతిరేకంగా చేసిన పోరాటం మర్చిపోలేనిది**

**- నీలం మధు ముదిరాజ్**





**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న అని నీలం మధు ముదిరాజ్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో పండగ సాయన్న చౌరస్తాలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ , ఎమ్మెల్యేలు ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి ముదిరాజులతో కలిసి పాల్గొన్నారు. పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్న కు పండగ సాయన్న పేరు వచ్చిందన్నారు. ముదిరాజ్ కులంలో పుట్టిన ఈ మహనీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి నిలిచి బహుజనాలకు అండగా నిలిచాడని గుర్తు చేశారు. మహావీరుడు స్ఫూర్తితో భవిష్యత్తు తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

# గూడెం మహిపాల్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏమి అన్యాయం చేసింది: మాజీ మంత్రి హరీష్ రావు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. 2001లో కేసీఆర్ ఉద్యమాన్ని పిడికెడు మందితో ప్రారంభించారు. అప్పుడు కూడా కుట్రలు జరిగాయి.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన 12మంది ఎమ్మెల్యేలను తీసుకున్నాడు కానీ కుట్రలు ఫలించలేదు. న్యాయం గెలిచింది. కేసీఆర్ 14 ఏళ్ల పోరాడా రాష్ట్రాన్ని సాధించారు. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందనన్నవాళ్లు తర్వాత కనిపించకుండా పోయారు. పార్టీకి కష్టాలు వస్తాయి. మీరు ధైర్యంగా ఉండండి. మీ బాధ్యత నేను తీసుకుంటా. మిమ్మల్ని పువ్వుల్లో పెట్టి చూసుకుంటా. ఎమ్మెల్యే పోతే పార్టీ పోదు. పటాన్‌చెరులో మంచి కార్యకర్తలు ఉన్నారు. ఇక్కడ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మళ్లీ ఎగిరేది గులాబి జెండానే. మీరందరూ కష్టపడితేనే మహిపాల్ రెడ్డి గెలిచారు. పటాన్‌చెరుకు ఏం కావాలంటే అది ఇచ్చాం. రోడ్లు, తాగునీళ్లు, స్టేడియం వంటి ఎన్నో అందించాం. నిధులు వరద పారించాం. గూడెం పోయినా గుండె ధైర్యం కోల్పోవాల్సిన అవసరం లేదు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు మాజీలు అయ్యేవరకు నిద్రపోం. మహిపాల్ రెడ్డికి మూడుసార్లు టికెట్లిచ్చి గెలిపిస్తే పార్టీ మారడానికి మనసెలా వచ్చింది? ఇది న్యాయామా? నీకిది తగునా?తల్లిలా దగ్గరికి తీసుకుని నీకు టికెట్ ఇచ్చింది బి ఆర్ ఎస్ పార్టీ. కార్యకర్తలకు ధైర్యం చెప్పుదాం అని వచ్చిన నాకే మీరు వేలాది మందిగా తరలివచ్చి ధైర్యం చెప్పారు. పార్టీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసుకుందాం. మళ్లీ గులాబీ జెండా ఎగిరేవరకు కష్టపడి పనిచేద్దాం. ఇప్పుడు రాష్ట్రంలో ఏం జరిగిందో ప్రజలందరూ చూస్తున్నారు. కేసీఆర్ పాలనను, కాంగ్రెస్ పాలనతోపోల్చుకుంటున్నారు. పార్టీ మారితే రాళ్లతో కొట్టండి అన్న రేవంత్ తనే ఇళ్లకు వెళ్లి కండువాలుకప్పుతున్నాడు.జీవోలో రేషన్ కార్డు ఆధారంగా రైతు రుణమాఫీ అని చెప్పారు. వ్యతిరేకత వస్తోందని మాట మార్చుతున్నారు. పాస్ బుక్ ఉంటే సరిపోతుందని నోటి మాటతో చెప్తున్నావు. అదే నిజమైతే జీవో మార్చు.వడ్లకు బోనస్ అని తర్వాత సన్నవడ్లకే బోనస్ అంటూ 90 శాతం రైతులకు బోనస్ ఎగ్గొట్టావు.ఇప్పుడు రుణ మాఫీ విషయంలోనూ అదే చేస్తున్నారు. పీఎం నిబంధనలు ఎందుకు..?రేషన్ కార్డు నిబంధనలు ఎందుకుఆరు నూరైనా సరే రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే.మీరు ధైర్యంగా ఉండండి, స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు, ఏ ఎన్నికలు వచ్చినా కష్టపడి పనిచేసి గెలుద్దాం.కాంగ్రెస్ దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఐదేళ్లకు మించి అధికారంలో లేదు.ఆరు గ్యారంటీల్లో ఒక్కటీ సరిగ్గా అమలు కాలేదు.బస్సు తప్ప అంతా తుస్సే. ఆ బస్సులోనూ లొల్లులే.ప్రజలు కాంగ్రెస్ లీడర్లను వదిలిపెట్టరు. పరిపాలన స్తంభించింది. జీతాలు అందడం లేదు. పాలేంటే నీళ్లేంటో తెలిసిపోతుంది.ఎమ్మెల్యే పోతే పార్టీ పోదు. పటాన్ చెరులో మంచి కార్యకర్తలు ఉన్నారు. ఇక్కడ ఎగిరేది మళ్లీ మన జెండానే.పదేళ్ల పాలనలో మనం అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించాం. కొన్ని విషయాలు విస్మరించాం.కార్యకర్తలపై, నాయకత్వం పై దృష్టిపెడతాం. మన మంచితనాన్ని ప్రజలు గుర్తిస్తారు. పార్టీ మారిన చోట ఉప ఎన్నికలు కచ్చితంగా వస్తాయి. దానికి ఇప్పట్నుంచే సిద్ధం కావాలి. పార్టీ మీకు అండగా ఉంటుందని కార్యకర్తలకు మాజీ మంత్రి హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పలువురు ప్రజా ప్రతినిధులు మహిళా నాయకులు భారీ ఎత్తున పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి





**వాస్తవ నేస్తంభీంపూర్:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం భీంపూర్ మండలంలోని అందర్ బంద్ గ్రామం లోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డితో కలిసి సందర్శించారు.అక్కడి సమస్యలను విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గిరిజన గ్రామాలను వెళ్లి అడ్మిషన్ లు చేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు.వన మహోత్సవంలో భాగంగా పాఠశాలలో చెట్లను నాటారు.సవారి బంగ్లా షెడ్ నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణి లక్ష్మి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు.అనంతరం భీంపూర్ మండల కేంద్రంలో పిరిలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రత్న ప్రభ సంతోష్,మండల కన్వీనర్ నాగయ్య,మాజీ సర్పంచులు కృష్ణ, మాడావి లింబాజి,నాయకులు హన్ను పటేల్,మనోహార్ పటేల్,కేమ గంగయ్య,నరేందర్ యాదవ్, జహూర్ అహ్మద్,సంజీవ్ రెడ్డి,బొంత నితిన్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## "కీలక" సంస్థల ఏర్పాటుకు దయాకర్ రెడ్డి స్థలాల పరిశీలన

**ఖమ్మ :** పాలేరు నియోజక వర్గ పరిపాలన సౌలభ్యం కోసం.... నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చు కే అందించేందుకు.... కులమత బేధాలు లేకుండా గురుకులాలు అన్ని ఒకే చోట ఉండేలా చొరవ చూపుతున్నారు పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... ఇందులో భాగంగా మంత్రి సూచనల మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను బుధవారం పరిశీలించారు. ఏసీపీ కార్యాలయం , రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర నియోజక వర్గ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉంటే పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఇబ్బందిలేకుండా ఉంటుందనే సదుద్దేశంతో ఖమ్మం రూరల్ మండలం తరుణి హాట్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన స్వామినారాయణ స్కూల్ యాజమాన్యానికి స్థలాన్ని ఇచ్చేందుకు శ్రీ సిటీ దగ్గర్లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇందుకోసం తిరుమలాయపాలెం మండలంలోని మరో స్థలాన్ని కూడా పరిశీలించనున్నారు. అదేవిధంగా పొన్నెకల్ లో ఇంటిగ్రేటెడ్ గురులాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు అన్ని ఒకే చోట ఉండి కులమత బేధాలు అనేవి లేకుండా ఉంటాయనేది ప్రభుత్వసదాభిప్రాయం. వీలైనంత త్వరగా మంత్రి పొంగులేటి చొరవతో వీటిని ఫైనల్ చేసి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## అధిష్టానం చేతుల్లో మంత్రివర్గ విస్తరణ

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**యాదాద్రి :** మంత్రివర్గ విస్తరణ అధిష్టానం చూసుకుంటుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. కమిట్మెంట్ ఉన్న నాయకులకు మంత్రివర్గ విస్తరణలో చోటు ఉంటుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక పార్లమెంట్ ఎన్నికలు రావడంతో మంత్రివర్గ విస్తరణ వాయిదా పడింది. తెలంగాణలోనే మొట్టమొదటి శ్రీ మహావిష్ణువు ఆలయాన్ని తొలి ఏకాదశి పర్వదినాన దర్శించుకోవడం ఆనందంగా ఉంది.

## సర్వమత సమ్మేళనంగా హస్సేన్ హుస్సేన్ రుయ్యాడి దైవ క్షేత్రం: జిల్లా ఎస్పి గౌష్ ఆలం ఐపిఎస్

**రూయ్యాడి గ్రామమంతా కలిసికట్టుగా పండుగ నిర్వహించడం ఆనందకరం**





**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** రుయ్యడి గ్రామం నందు గల సుప్రసిద్ధ దైవ క్షేత్రం హస్సేన్ హుస్సేన్ దైవాలను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో జిల్లా ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. హస్సేన్ హుస్సేన్ దైవదర్శనాన్ని చేసుకుని శాలువాతో అలంకరించడం జరిగింది. తదుపరి గ్రామస్తులు తో కలిసి గ్రామం సమావేశ మందిరం లో గ్రామ చరిత్ర,సంస్కృతి, ఆచారాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ గ్రామస్తులంతా కలిసికట్టుగా పండుగలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకావాలని తెలిపారు. గ్రామంలో పోలీసులకు సంబంధించి ఎటువంటి సమస్యలకైనా తనను సంప్రదించవచ్చు అని సూచించారు. ఈ దైవ క్షేత్రం సర్వమత సమేతంగా నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ విజయ డైరీ ఛైర్మెన్ లోక భూమా రెడ్డి, డి.ఎస్.పి.ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కే ఫనిధర్, సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలు ఉన్నా వెళ్లిపోయినా బీఆర్ఎస్‌కు పోయేదేమీ లేదు

**కార్యకర్తలే మాకు కొండంత అండ : హరీశ్‌రావు**

**హైదరాబాద్ :** ఎమ్మెల్యేలు ఉన్నా వెళ్లిపోయినా బీఆర్ఎస్‌కు పోయేదేమీ లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వైఎస్ హయాంలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కున్నారని గుర్తు చేశారు. అప్పుడు కూడా బీఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారని చెప్పారు. కానీ బీఆర్ఎస్‌కు ఏమీ కాలేదని, ఏమీ చేయలేకపోయారని పేర్కొన్నారు.పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసిందని హరీశ్‌రావు ప్రశ్నించారు. మహిపాల్‌రెడ్డిని మూడుసార్లు ఎమ్మెల్యేను చేసిందని గుర్తు చేశారు. గూడెం వెళ్లిపోయినా.. బీఆర్ఎస్ కార్యకర్తలు గుండె ధైర్యంతో ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ నమ్ముకున్నది కార్యకర్తలను, ప్రజలను మాత్రమే అని స్పష్టం చేశారు. పార్టీ మారే ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టమన్నా రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఇప్పుడు విపక్ష ఎమ్మెల్యేలను లాక్కుంటున్నారని అన్నారు.కాగా, పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరటం ఆ పార్టీ నేతలకు మింగుడు పడటం లేదు. ముఖ్యంగా పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిష్టానం నిర్ణయాన్ని తప్పుబడుతున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసిన మహిపాల్‌రెడ్డిని పార్టీలో ఎలా చేర్చుకుంటారంటూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరీముఖ్యం గా కాంగ్రెస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి చేరికను తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తుంది. అందుకే మహిపాల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక కార్యక్రమానికి కాటా శ్రీనివాస్‌గౌడ్ దూరంగా ఉన్నారు. కాటా వర్గానికి చెందిన నాయకులు బాహాటంగానే మహిపాల్‌రెడ్డి చేరికను వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయమై కాటా, మహిపాల్‌రెడ్డి అనుచరుల మధ్య సోషల్ మీడియా వేదికగా రెండురోజులుగా వార్ కొనసాగుతున్నది.

## మీరు చేసిన దోపిడి పనులే అందరూ చేస్తారనుకోవడం అవివేకం

**మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి**

**మంథని :** గతంలో బిఆర్ఎస్ పాలనలో మీరు చేసిన దోపిడీల పనులే ప్రస్తుతం శ్రీధర్ బాబు హయాంలో కొనసాగిస్తున్నారని అనుకోవడం పూర్తిగా వారి అవివేకానికి నిదర్శనమని మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి మున్సిపల్ పాలక మండలి సభ్యులతో కలసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం టిఆర్ఎస్ పార్టీ నాయకుడు పుట్ట మధుకర్ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆయన సోదరులు శ్రీనుబాబు పై మరియు మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి పై చేసిన ఆరోపణలను మున్సిపల్ చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులకు తాము తమ నాయకులు ఎవరు అడ్డుపడరని చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి పుట్ట మధు మాట్లాడుతున్నారని విమర్శించారు. మంథని నుండి గెలిచిన వ్యక్తి శ్రీధర్ బాబు ఒక్కరే అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో మంథని ప్రాంత ప్రజలకు ఎట్లాంటి అసౌకర్యాలను కలిగిన తన సోదరుడు శీను బాబు ద్వారా నిత్యం అందుబాటులో ఇద్దరు నాయకులు సేవ చేస్తున్నారని అటువంటి ప్రజా సేవ చేసే నాయకులపై విమర్శలు చేస్తే రాజకీయ పుట్టుగతూలు ఉండవనీ హెచ్చరించారు. తాము స్థానికులం కాదంటూ చేసిన ఆరోపణలు సైతం తీవ్రంగా ఖండిస్తున్నామని తాము పుట్టి పెరిగిన ప్రాంతం చదువుకున్న ప్రాంతం సైతం మంథని అని మా యొక్క స్థానికత విషయంలో ఏవైనా అనుమానాలు ఉంటే పుట్ట మధు వారి సతీమణి పుట్ట శైలజని అడిగి తెలుసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులు అక్రమాలకు పాల్పడే చరిత్ర తమ నాయకులది తమ పార్టీ శ్రేణులది కాదని ఆ అలవాటు గతంలో ఉంది గనుక పచ్చకామర్ల వాళ్లకి లోకమంతా పచ్చగా కనబరిచినట్లు అగుపిస్తుందని ఇకనైనా ఇటువంటి చౌకబారు ఆరోపణలు మానుకొని తమ పనులు తాము చూసుకుంటే మంచిదని హితవు పలికారు.పుట్ట మధు ప్రజల్లో కనుమవుతున్న విషయాన్ని తెలుసుకొని నిత్యం వార్తల్లో కనబడాలని ఉద్దేశంతో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని అన్నారు. ఆరోపణలు చేయడం కాదు ఆధారాలతో బయటపెట్టాలని లేనిపక్షంలో ప్రజల నుంచి చీత్కారాలను ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, రమేష్, వేముల లక్ష్మి సమ్మయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com